ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 19.07.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. క్రిమినల్ ప్రాసిక్యూషన్ నుండి గవర్నర్‌లకు మినహాయింపును కల్పించే.. రాజ్యాంగంలోని 361వ అధికరణ స్వరూప స్వభావాన్ని పరిశీలించడానికి సుప్రీంకోర్టు ఈరోజు అంగీకరించింది.
2. మైక్రోసాఫ్ట్ సాఫ్ట్ వేర్ కుప్పకూలడంతో ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మందికి నష్టం జరిగింది. వివిధ వాణిజ్య , వ్యాపారాలు బ్యాంకింగ్ సేవలు విమానయాన సేవల ఐటీ నెట్వర్క్లు స్తంభించిపోయాయి.
3. వ్యవసాయంలో రసాయన ఎరువులు వాడకుండానే పంటల ఉత్పత్తిని పెంచవచ్చని.. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.
4. ఖేలో ఇండియా ప్రతిభా గుర్తింపు పథకం 'కీర్తి' రెండవ విడత కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి మన్సూఖ్ మాండవీయ ఈరోజు ప్రారంభించారు.

## SC-WB GOVERNOR

క్రిమినల్ ప్రాసిక్యూషన్ నుండి గవర్నర్‌లకు మినహాయింపును కల్పించే రాజ్యాంగంలోని 361వ అధికరణ స్వాభావ స్వరూపాన్ని పరిశీలించడానికి సుప్రీంకోర్టు ఈ రోజు అంగీకరించింది. పశ్చిమ బెంగాల్ రాజ్‌భవన్‌లో గవర్నర్ సివి ఆనంద బోస్ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, అక్కడి అధికారులు తనను అక్రమంగా నిర్బంధించారని ఆరోపించిన మాజీ మహిళా ఉద్యోగి పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్దివాలా , మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ మహిళ పిటిషన్ పై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది . రాజ్యాంగంలో 32 వ

అధికరణ కింద దాఖలు చేసిన పిటిషన్‌లో భారత ప్రభుత్వాన్ని ఇంప్లీడ్ చేయడానికి ఆమెకు స్వేచ్ఛను ఇచ్చింది. రాజ్యాంగ సమస్యను పరిష్కరించడంలో అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి సహాయాన్ని కూడా కోరింది.

NSD

**IT OUTAGE:**

మైక్రోసాఫ్ట్ సాఫ్ట్వేర్ కుప్పకూలడంతో ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది కి నష్టం జరిగింది. వివిధ వాణిజ్య, వ్యాపారాలు బ్యాంకింగ్ సేవలు విమానయాన సేవల ఐటీ నెట్వర్క్లు స్తంభించిపోయాయి. ఇండిగో , ఆకాశ ఎయిర్ , స్పైస్ జెట్ ఎయిర్ లైన్స్ మొదలైన విమానయాన సంస్థల చెక్ ఇన్ ప్రవేశ సేవలు దేశవ్యాప్తంగా నిలిచిపోయాయి. ఈ ఉదయం నుంచి తమ చెక్ ఇన్ వ్యవస్థలు పనిచేయడం లేదని ప్రపంచవ్యాప్తంగా విమానయాన సంస్థలు తెలిపాయి. ఈ సమస్య పరిష్కారానికి ప్రస్తుతం Airlines సంస్థలు మైక్రోసాఫ్ట్ తో కలిసి పని చేస్తున్నాయి ముంబై విమానాశ్రయంలో ముఖ్యంగా ఐటి వ్యవస్థ కుప్పకూలడంతో విమాన సేవలకు అంతరాయం కలిగింది. ఢిల్లీ విమానాశ్రయంలో కొంత ప్రభావం కనిపిం చింది. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కూడా ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలగడంతో ప్రయాణికులు సామాజిక మాధ్యమాల ద్వారా తమ ఇబ్బందులను ప్రకటిస్తున్నారు. మైక్రోసాఫ్ట్ ఔటేజీ కారణంగా అమెరికాలో కూడా అనేక విమాన సేవలు ప్రభావితమయ్యాయి. అమెరికా కేంద్రంగా పనిచేసే సైబర్ భద్రత సంస్థ క్రౌడ్ స్ట్రైక్ కి సంబంధించి ఈ సమస్య ప్రారంభమైనట్లు తెలుస్తోంది. తమ ఇంజనీరింగ్ బృందాలు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నయని ఆ సంస్థ తెలియచేసింది.

NSD

**UNION AGRICULTURE MINISTER**

వ్యవసాయంలో రసాయన ఎరువులు వాడకుండానే ఉత్పత్తిని పెంచవచ్చని కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. లక్నోలో ప్రకృతి వ్యవసాయం , సైన్స్ పై ప్రాంతీయ సంప్రదింపుల కార్యక్రమంలో చౌహాన్ ప్రసంగిస్తూ ... సహజ వ్యవసాయం

కోసం కేంద్ర ప్రభుత్వం అఖిల భారత స్థాయి అవగాహన ప్రచారాన్ని ప్రారంభిస్తుందని చెప్పారు. రైతులు సహజ వ్యవసాయం చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ విజ్ఞప్తి చేసినట్లు ఆకాశవాణి ప్రతినిధి నివేదించారు. ప్రారంభ రెండేళ్లలో ఉత్పత్తి తక్కువగా ఉంటుందని, అందువల్ల సహజ వ్యవసాయానికి మొదటి మూడు సంవత్సరాలు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రభుత్వం సర్టిఫికెట్లు కూడా అందజేస్తుందని కేంద్ర మంత్రి చెప్పారు. రైతులు తమ ఉత్పత్తికి మంచి రేట్లు కూడా పొందుతారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. సహజ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ఉత్తరప్రదేశ్‌లో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో నాలుగు వ్యవసాయ విశ్వ విద్యాలయాలు, 89 అగ్రికల్చర్ సైన్స్ సెంటర్లు , రెండు సెంట్రల్ అగ్రికల్చర్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసినట్లు యోగి ఈ సందర్భంగా తెలిపారు.

NSD

## MISSILE DEFENCE INDIA 2024

రక్షణ, యుద్ధ రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం వల్ల వైమానిక దళం బాధ్యతలు మరింత పెరిగాయని వైమానిక దళ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అన్నారు. ఎయిర్ అండ్ మిస్సైల్ డిఫెన్స్ ఇండియా సెమినార్ - ఎగ్జిబిషన్ 2024లో ఎయిర్ మార్షల్ ప్రారంభోపన్యాసం చేస్తూ... వైమానిక దళం ఇప్పుడు వివిధ బలగాలలో బలాన్ని పెంచే శక్తిగా మారిందని, అందువల్ల ఇది ప్రతి ముఖ్యమైన సాంకేతిక అభివృద్ధిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు.

NSD

## KWATRA- US AMBASSADOR

మాజీ విదేశాంగ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా అమెరికాలో భారత రాయబారిగా నియమితులయ్యారు. 1988 బ్యాచ్ IFS అధికారి అయిన క్వాత్రా ప్రస్తుత రాయబారి తరంజిత్

సింగ్ సంధు పదవీ విరమణ తర్వాత త్వరలో ఈ పదవిని చేపట్టనున్నారు.
NSD

**FUR REV. TRAIN DERAILMENT UPDATE**

ఉత్తరప్రదేశ్‌లో గోండా రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. ఈరోజు లక్నో ఆసుపత్రిలో గాయపడిన ఒక వ్యక్తి మరణించగా , రైలు కోచ్ నుండి మరొక మృతదేహాన్ని ఈరోజు స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. నిన్న మధ్యాహ్నం దిబ్రూగఢ్ వెళ్లే రైలు 21 కోచ్‌లు పట్టాలు తప్పడంతో 30 మంది గాయపడ్డార ని రైల్వే శాఖ తెలియజేసింది. లక్నో గౌహతి ప్రధాన రైలు మార్గం పునరుద్ధరణ యుద్ధప్రాతిపదికన సాగుతోంది. కాగా రైళ్లను ఇతర మార్గాల్లో మళ్లించారు.
NSD

**REV BANGLADESH-PROTESTS**

బంగ్లాదేశ్‌లో కోటా వ్యతిరేక నిరసనల్లో మృతుల సంఖ్య 39కి చేరింది. ప్రభుత్వ ఉద్యోగాల కోటా విధానంలో సంస్కరణలను డిమాండ్ చేస్తూ విద్యార్థులు చేసిన నిరసనలపై దేశంలో హింస పెరిగిందని వార్తలను బట్టి తెలుస్తోంది. ఈ నిరసనలో నేపథ్యంలో బంగ్లాదేశ్‌లోని టెలివిజన్ న్యూస్ ఛానెళ్ల ప్రసారం ఆగిపోయాయి. టెలికమ్యూనికేషన్‌లకు అంతరాయం ఏర్పడింది. అనేక వార్తాపత్రిక వెబ్‌సైట్‌లు , సోషల్ మీడియా ఖాతాలు స్తంభించి పోయాయి. దేశంలో మొబైల్ ఇంటర్నెట్‌ను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. నిరసనకారులతో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని న్యాయశాఖ మంత్రి అనిసుల్ హుక్ తెలిపారు. ఢాకాలోని భారత హైకమిషన్ తమ దేశస్తు లకు ఒక హెచ్చరిక జారీ చేస్తూ ప్రయాణాలను మానుకోవాలని సూచించింది. ఢాకాలోని భారత హైకమిషన్ జారీ చేసిన సలహాను అనుసరించాల్సిందిగా బంగ్లాదేశ్‌లోని భారతీయ పౌరులను విదేశాంగ మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా పోస్ట్ లో సూచించింది. మరోవైపు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింసాకాండపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గుటెర్రెస్ దేశంలోని పరిణామాలను చాలా దగ్గరగా పరిశీలిస్తున్నారని, ఐక్యరాజ్య సమితి ప్రతినిధి ఈ

సందర్భంగా తెలియజేశారు.

NSD

**PM- LOCKHEED MARTIN**

మేక్ ఇన్ ఇండియా , మేక్ ఫర్ ది వరల్డ్ విజన్‌ను సాకారం చేయడంలో డిఫెన్స్ దిగ్గజం లాక్‌హీడ్ మార్టిన్ నిబద్ధతను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. లాక్‌హీడ్ మార్టిన్ సీఈఓ జిమ్ టైక్లెట్ నిన్న నరేంద్రమోదీని కలుసుకున్నారు. భారతదేశం-అమెరికా ఏరోస్పేస్, డిఫెన్స్ ఇండస్ట్రియల్ సహకారంలో లాక్‌హీడ్ మార్టిన్ కీలక భాగస్వామి అని నరేంద్రమోదీ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు.

NSD

**PM-MANN KI BAAT**:

ఈనెల 28వ తేదీన ప్రసారం కానున్న మన్ కీ బాత్ ప్రసంగానికి ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో సలహాలు, సూచనలు రావడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మో దీ హర్షం వ్యక్తం చేశారు . సోషల్ మీడియాలో ఈరోజు ఈ విషయం తెలియజేస్తూ నరేంద్రమోదీ తన ప్రసంగంలో ప్రస్తావించవలసిన అంశాల గురించి తనకు అసంఖ్యాకంగా సూచనలు లభిస్తున్నాయని చెప్పారు. ముఖ్యంగా సమాజాన్ని పరివర్తనం చేసేందుకు చేస్తున్న సమిష్టి ప్రయత్నాల గురించి మాట్లాడవలసిందిగా అనేక మంది యువజనులు తనకు సూచించడం ఎంతో సంతోషకరమని ప్రధానమంత్రి అన్నారు. మై గౌవ్ నమో ఆప్ పైన తమ సూచనలు చేయాలని లేదా 1800117800 నెంబర్ పై సందేశాన్ని రికార్డు చే సి పంపా లని ప్రధానమంత్రి సూచించారు. ఆకాశవాణి ద్వారా ప్రతి నెల ప్రధానమంత్రి నరేంద్ర మో దీ దేశ ప్రజలతో తన మనసులోని ఆలోచనలను పంచుకొనే మన్ కి బాత్ ప్రసంగం ఈనెల 28వ తేదీన ప్రసారం అవుతుంది.

NSD

**MANDAVIYA OLYMPICS**

2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి క్రీడలు కీలక చోదకమని యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు భారతదేశ ఒలింపియన్లు , పారాలింపియన్లు పాల్గొన్న పరస్పర సంభాషణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... భారతదేశం వైవిధ్యభరితమైన దేశమని అన్నారు. ఈ సందర్భంగా, పారిస్ ఒలింపిక్స్ లో పోటీపడనున్న భారత క్రీడాకారులతో ముచ్చటించి వారిని ప్రోత్సహించారు. "పాత్‌వే టు ప్యారిస్" అనే బుక్‌లెట్‌ను కూడా మంత్రి ఆవిష్కరించారు.

NSD

**KIRTI:**

ఖేలో ఇండియా ప్రతిభా గుర్తింపు పథకం 'కీర్తి' ని కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడల శాఖ మంత్రి మన్సూఖ్ మాడవీయ ఈరోజు ప్రారంభించారు. కొత్త ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కీర్తి పథకం రెండో విడతను ఆయన ప్రారంభించారు. ఆధునిక ICT టూల్స్, భౌగోళిక ఉత్తమ పద్ధతుల ఆధారంగా ప్రతిభను గుర్తించేందుకు KIRTI కీర్తి పథకం ఏర్పాటు చేసినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. అన్ని రాష్ట్రాలను ఇందులో చేర్చి , అట్టడుగు స్థాయిలో సైతం ఉన్న ప్రతిభను గుర్తించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. కాగా, KIRTI పథకం మొదటి దశను ఈ సంవత్సరం మార్చి 12న చండీగఢ్‌లో ప్రారంభించారు. తొలి విడతలో 70 కేంద్రాల్లో 3 లక్షల 62 వేల 683 రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్ , మొదలైన విభాగాల్లో ఔత్సాహిక క్రీడాకారులు 11 విభాగాలలో తమ పేర్లు నమోదు చేసుకున్నారు.

NSD

PKM::DIVYA DP-I 19.07.2024

**UNION AGRICULTURE MINISTER**

Union Minister for Agriculture and Farmers Welfare, Shivraj Singh Chouhan claimed that production can be increased without using chemical fertilizer in the farming. While addressing the regional consultation programme on science of natural farming in Lucknow, Mr. Chouhan added

that the Central Government will start all India level awareness campaign for natural farming. Akashwani correspondent reports that Union Agriculture Minister Shivraj Singh Chauhan appealed to the farmers to start natural farming. He added that for the initial two years production will be less hence the government will provide subsidy for the first three year for natural farming. The Union Minister added that the government will also provide certificates to the farmers for natural farming. Farmers will also get better rates for their production. He added that our aim is to focus on fertilizer free farming, it will not only decrease the cost of farming but it will also be beneficial for health.

During his address, Governor of Gujarat Acharya Devvrat said that natural farming and organic farming are two different things and it is important to understand this difference. He also highlighted the benefits of natural farming. He said that natural farming needs less water and it is very beneficial for farmers. He added that it is good that the government now understands the importance of natural farming.

Speaking on the occasion CM of Uttar Pradesh Yogi Adityanath said that in Uttar Pradesh steps are being taken to promote products of natural farming. Directions have been given to all six agriculture universities to improve certification labs. CM Yogi informed that four Agriculture Universities, 89 Agriculture Science Centres and two Central Agriculture Universities have been set up in Uttar Pradesh.

Om Awasthi, Lucknow, Mail/1345hrs.

PKM DP-I 19.07.2024

**MANDAVIYA OLYMPICS**

Youth Affairs and Sports Minister, Dr Mansukh Mandaviya today said that Sports will be a key driver for India to be a developed nation by 2047. Speaking at an interactive session featuring India's Olympians and Paralympians in New Delhi, Dr Mandaviya said that India has a diverse population with a very high potential. He added that the country can only boost their medal tally with proper support and opportunities and the government is taking steps in this direction. On the occasion, the Minister also launched the booklet, "Pathway to Paris", highlighting India's preparations, finding and details of Indian athletes competing at the Paris Olympics. Talking to Akashwani News, 2004 Athens Paralympics Gold

medalist, Devendra Jhajharia talked about what to expect from the Indian Olympic contigent. Olympian Jitu Rai Expressed confidence that the Indian contingent will perform better in upcoming Paris Olympics. He also lauded the government for its support to the athletes.
[ SB- Jitu Rai / Mail]

<><>ADARSH/Abhishek/1402
PKM DP-I 19.07.2024

**SC-WB GOVERNOR**

The Supreme Court today agreed to examine the contours of Article 361 of the Constitution which grants blanket immunity to governors from any kind of criminal prosecution. The top court's order came on a plea of former woman employee of West Bengal Raj Bhavan of who has alleged molestation by Governor C V Ananda Bose and her wrongful confinement by the officials there. The bench comprising Chief Justice of India DY Chandrachud, Justices JB Pardiwala and Manoj Misra also issued a notice to the West Bengal government on the plea of the woman and granted her liberty to implead the Union of India in the petition filed under Article 32 of the Constitution. It also sought the assistance of Attorney General R Venkataramani in dealing with the constitutional issue. <><><>
SWATI/NET/1351

PKM::DIVYA DP-I 19.07.2024

**FUR REV. TRAIN DERAILMENT UPDATE**

In Uttar Pradesh, death toll mounted to four in Gonda rail accident. One person succumbed to the injuries in a Lucknow hospital and another body was recovered from coach of the train today. Two other injured are in serious condition. As per the information from Railways, 21 coaches of the Dibrugarh bound train derailed yesterday afternoon, in which 30 persons suffered injuries. The restoration of the Lucknow Guwahati main rail route is going on war footing. Meanwhile, trains have been diverted to other routes.

SUSHIL CHANDRA TIWARI /GORAKHPUR/MAIL/1347 HRS
PKM DP-I 19.07.2024

**PM- LOCKHEED MARTIN**

Prime Minister Narendra Modi has lauded defence major Lockheed Martin's commitment towards realising the vision of Make in India, Make for the World. CEO of Lockheed Martin, Jim Taiclet met Mr. Modi yesterday. In a social media post, Mr. Modi said that Lockheed Martin is a key partner in India-US Aerospace and Defence Industrial cooperation.

<><><>DIWAKER/1307

PKM DP-1 19.07.2024

**MISSILE DEFENCE INDIA 2024**

Vice Chief of the Air Staff, Air Marshal Amar Preet Singh today said that responsibilities of the Air Force have increased due to the evolution of technology in defence and warfare. Delivering the inaugural address at the Air and Missile Defence India Seminar and Exhibition 2024, Air Marshal Singh said that the Air Force is now a force multiplier across different forces, thus it needs to keep up with every important technological development. He added that communication and data play a crucial role as well and that the defence forces need to have a robust and multi-later protection system. Mr Singh also highlighted the need for India to be self-reliant in the field of but cautioned that it must come at the cost of quality.

<><>Adarsh/1354

PKM DP-II 19.07.2024

**REV BANGLADESH-PROTESTS**

In Bangladesh, death toll has reached 39 in the anti-quota protests. According to media reports, violence escalated in the country over protests by students demanding reforms in the quota system for government jobs. As a result of the unrest, television news channels in Bangladesh are off the air, telecommunications has been disrupted, and many newspaper websites and social media accounts are inactive. Mobile internet has also been temporarily suspended in the country in the wake of the protests.

Law Minister Anisul Huq has said the government is willing to hold talks with the protesters. The Indian High Commission in Dhaka has advised its nationals to avoid local travel and minimize movement outside their living premises. The External Affairs Ministry in a social media post requested Indian nationals in Bangladesh to follow the advisory issued by

the Indian High Commission in Dhaka. Meanwhile, UN Secretary-General Antonio Guterres has expressed deep concern at the ongoing violence in Bangladesh. The UN Chief's spokesperson said, Mr Guterres is following the developments in the country very closely and urged authorities in Dhaka to work with its young population and find solutions to the ongoing challenges.

SWATI/NET/1248 HRS

PKM DP-I 19.07.2024

**KWATRA- US AMBASSADOR**

Former Foreign Secretary Vinay Mohan Kwatra has been appointed as the next Ambassador of India to the United States of America. A 1988 batch IFS officer, Mr. Kwatra is expected to take up the assignment shortly. The post was vacant after the retirement of the then Ambassador Taranjit Singh Sandhu.

<><><><>DIWAKER/1347